

ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI,
V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు:
85200 10739, 85200 23866
జె.లక్ష్మీకాంత రెడ్డి, చైర్మన్



పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 185 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | మంగళవారం 08- 10 - 2024 | వెల - 2 | Digital Edition


# ప్రధాని ముందుకు తిరుమల లడ్డూ వివాదం..!

## కీలక అంశాలపై మోదీతో సీఎం చంద్రబాబు చర్చ..




ఏపీ సీఎం చంద్రబాబు ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. అమరావతికి వరల్డ్ బ్యాంకు నిధులు, పోలవరం తొలి దశ నిధులు, విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం, వైజాగ్ రైల్వే జోన్ తో పాటు వరద సాయం తదితర అంశాలపై మోదీతో చర్చిస్తున్నారు. అలాగే, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపైన పూర్తి ఆధారాలను ప్రధానికి సమర్పించనున్నారు చంద్రబాబు.మరిన్ని నిధులు ఇవ్వాలని విన్నపం..

ఏపీ పరిస్థితులకు సంబంధించి చంద్రబాబు ప్రధానితో డిస్కస్ చేస్తున్నారు. వంద రోజుల కూటమి ప్రభుత్వం పాలన, ఏపీలో ఎన్డీయే సర్కార్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు.. వీటన్నింటికి సంబంధించిన అంశాలను ప్రధాని దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో విజయవాడకు తీరని నష్టం జరిగింది. ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయల నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం వాటాగా.. కేంద్ర హెూంశాఖ విడుదల చేయడం జరిగింది. ఇంకా అపార నష్టం జరిగింది, రైతులు పంటలు నష్టపోయారు, అలాగే పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయి కాబట్టి కేంద్రం మరింత ఆర్థిక సాయం చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.ప్రపంచ బ్యాంకు నుంచి రుణసాయం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి..

వరద సాయానికి సంబంధించిన నిధులను పెంచాలని కేంద్రాన్ని కోరారు చంద్రబాబు. పోలవరం ప్రాజెక్ట్ తొలి విడతకు సంబంధించిన నిధులను కూడా త్వరితగతిన విడుదల చేయాలని ప్రధాని దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లనున్నారు.

-మిగతా2లో

# చెరువులు, నాలాలపై ఉన్న నిర్మాణాలపై సీఎం రేవంత్ కు కీలక నివేదిక..





చెరువులు, నాలాలపై ఉన్న నిర్మాణాలపై పూర్తి రిపోర్టును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు అధికారులు. 2014 తర్వాత ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రతి చెరువుపైన రిపోర్టులో పూర్తి వివరాలను అధికారులు ప్రభుత్వానికి తెలియజేశారు. హైదరాబాద్ 920 చెరువులు ఉంటే అందులో 225 చెరువులు పూర్తి స్థాయిలో ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. 195 చెరువులు పాక్షికంగా ఆక్రమణకు గురైనట్లు అధికారులు తెలిపారు.గత పదేళ్ల కాలంలో 20 చెరువులు పూర్తిగా కబ్జా అయ్యాయని, 24 చెరువుల్లో పాక్షికంగా, 127 చెరువుల్లో పెద్ద మొత్తంలో ఆక్రమణలు జరిగాయని వెల్లడైంది. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ ద్వారా రేవంత్ సర్కార్ ఈ సర్వే నిర్వహించింది.

### 225 చెరువులు కబ్జా..

హైదరాబాద్ నగరంలో మొత్తం 920 చెరువులు ఉండగా.. రాష్ట్రం ఏర్పడే నాటికి 225 చెరువులు పూర్తి స్థాయిలో కబ్జాకు గురై, ఆ చెరువులు కనుమరుగు అయిపోయాయి అన్నట్లుగా అధికారులు లెక్కలు తేల్చారు. ఆ తర్వాత మరొక 44 చెరువులు గడిచిన తొమ్మిది పదేళ్లలో కబ్జాకు గురైనట్లుగా లెక్కలు వేశారు. ఇప్పుడు మొత్తంగా 269 చెరువులు పూర్తి స్థాయిలో కనుమరుగు కాగా, 127 చెరువులు పాక్షికంగా కనుమరుగు కావడం జరిగింది. ఇక, 524 చెరువులకు సంబంధించి ఎలాంటి కబ్జాలు లేనట్లుగా గుర్తించారు.

### చెరువులకు బౌండరీలు ఫిక్స్ చేశాకే ముందుకు..

ప్రధానంగా వీటన్నింటపై ఫోకస్ చేసిన అధికారులు చాలా వేగంగా వీటన్నింటిని అభివృద్ధి చేయాలి, అదే విధంగా ఉండేటటువంటి కబ్జాలు తొలగించాలని నిర?యించారు.

-మిగతా2లో

### చెరువులపై అధికారులు ఫోకస్..

హైదరాబాద్ నగరంలో చెరువులపై అధికారులు ఫోకస్ చేశారు. ప్రధానంగా హైడ్రా ఏర్పాటు చేశాక ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేశాయి. దాంతో ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళ్లాలని అధికారులు నిర?యించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ఉండే చెరువుల లెక్కలు తీశారు. 2014 వరకు అంటే రాష్ట్రం ఏర్పడే వరకు హైదరాబాద్ నగరంలో చెరువులు పరిస్థితి ఏంటి? అనే అంశాలతో పాటు గడిచిన పదేళ్లలో చెరువులు ఏ విధంగా కబ్జా అయ్యాయి అనేటటువంటి అంశాలపైన ఫోకస్ పెట్టారు.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.

## గైరాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు.

## పిజిఆర్ఎస్ కు 210 విజ్ఞప్తులు.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 07, రిపబ్లిక్ న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు.

2లో

# పవన్ కల్యాణ్‌పై కేఏ పాల్ పోలీసులకు ఫిర్యాదు..



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల పవన్ కల్యాణ్ ఓ మీటింగ్‌లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

### యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తా



2లో

# మల్లారెడ్డి స్కెచ్ మామూలుగా లేదుగా.. ఒకే దెబ్బకు మోదీ, రేవంత్ తో ఫ్రెండ్షిప్!



తన కాలేజీలవైపు హైడ్రా బుల్డోజర్లు రాకుండా ఆపడానికి.. ఆస్తులపైకి ఈడీ దాడులు చేయకుండా ఉండేందుకు మల్లారెడ్డి కొత్త స్కెచ్ వేశారన్న చర్చ జోరుగా సాగుతోంది. టీడీపీలో చేరి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రేవంత్ సర్కార్ కు దగ్గర అవ్వాలని ఆయన ప్లాన్ చేస్తున్నారన్న టాక్ నడుస్తోంది.

కూల్చివేతలు, కేసుల భయంతో మాజీ మంత్రి మల్లారెడ్డి కొత్త స్కెచ్ వేశారా? కాంగ్రెస్ లో చేరేందుకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో రూటు మార్చారా? బీజేపీలో చేరకుండానే కేంద్రం నుంచి, కాంగ్రెస్ లో చేరకుండానే రేవంత్ సర్కార్ నుంచి ఇబ్బందులు రాకుండా ఉండేలా వ్యూహాలు రాచిస్తున్నారా? ఈ రోజు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే.. ఈ ప్రశ్నలకు సమాధానం అవును అనే అనిపిస్తోంది. ఈ రోజు అకస్మాత్తుగా ఏపీ రాజధాని అమరావతిలో ప్రత్యక్షమయ్యారు మల్లారెడ్డి. అల్లుడు రాజశేఖర్ రెడ్డి, వియ్యంకుడు తీగల కృష్ణా?రెడ్డిని వెంట బెట్టుకుని మల్లారెడ్డి చంద్రబాబును కలిశారు. తన మనవరాలు వివాహానికి రావాలని ఆహ్వానించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. సమావేశం అనంతరం బయటకు వచ్చిన తీగల కృష్ణా?రెడ్డి తాను టీడీపీలో చేరబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు.తనతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సైతం ఆ పార్టీలో చేరుతారని ప్రకటించారు.

2లో

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

## బనగానపల్లి మండల కేంద్రంలో శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించిన మంత్రి.

వివరాలు 2లో

బనగానపల్లె, అక్టోబర్ 07, రిపబ్లిక్ న్యూస్



# పీవీ సునీల్ కుమార్‌పై ప్రభుత్వం చర్యలు



**అమరావతి, అక్టోబర్ 7** రిపబ్లిక్ న్యూస్ : వెయిటింగ్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పీవీ సునీల్ కుమార్‌పై ఛార్జెస్ ఫ్రేమ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ సీఐడీ ఛీఫ్, అడిషన్ డీజీపీ, డీజీ సునీల్ కుమార్‌పై అఖిలభారత సర్వీసు నిబంధనలు 1969 ప్రకారం చార్జెస్ ఫ్రేమ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 1695ను సర్కార్ విడుదల చేసింది.

-మిగతా2లో

## ప్రధాని ముందుకు తిరుమల లడ్డూ వివాదం..!

అలాగే, అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి రుణ సాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరబోతున్నారని సమాచారం.

**లడ్డూ వివాదంపై ప్రధానికి ఆధారాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు..!**

ఇక ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన అంశం లడ్డూ ప్రసాదం కల్తీ వివాదం. ఈ వివాదం సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్లింది. లడ్డూ కల్తీ వివాదంపై స్వతంత్ర దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. లడ్డూ వివాదం వ్యవహారంపై ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు వివరించే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర మంత్రులు నేరుగా చంద్రబాబుకి ఫోన్ చేసి లడ్డూ వివాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## చెరువులు, నాలాలపై ఉన్న నిర్మాణాలపై సీఎం రేవంత్ కు కీలక నివేదిక..

అయితే, వీటన్నింటికి ఒక అడ్డంకి ఏర్పడుతుంది. పూర్తి స్థాయిలో చెరువులకు బౌండరీలు ఫిక్స్ చేశాకే ముందుకెళ్లాలని నిర?యించారు.

అందుకు అనుగుణంగా లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు రెగులర్ గా జరుగుతున్నాయి. గడిచిన 15 రోజుల్లో రెండవ కమిటీ సమావేశం జరిగింది. 2017-18 తర్వాత లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఇటీవలి కాలంలో రెండుసార్లు సమావేశం కావడం జరిగింది.

ఇందులో ముఖ్యంగా ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖతో పాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. పూర్తి స్థాయిలో దీనికి సంబంధించిన డేటాను సేకరించాలని నిర?యించారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీ సీ జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రైతులకు అనుకూల ప్రభుత్వం ఉందని, అన్నదాతలకు అన్ని విధాల అండగా నిలబడే ప్రభుత్వమని మంత్రి చెప్పారు. సోమవారం బనగానపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని రైతులను సూచించారు. అర్హులైన రైతులందరికీ నాణ్యమైన శనగ విత్తనాలను పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు వర్షాలు ఆశాజనకంగా పడుతున్నాయని, నాణ్యమైన విత్తనాలు వాడి రైతులు మంచి రాబడి సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే మరిన్ని విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుధాకర్, కోవెలకుంట్ల ఎంఎవో డి. నిరంజన్ సంజామల ఎంఎవో వై. సుధాకర్ రెడ్డి, బనగానపల్లె ఎంఎవో సి. సుబ్బారెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీ సునీల్ కుమార్‌పై ప్రభుత్వం చర్యలు

అఖిత భారత సర్వీసు అధికారిగా ఉన్న పీవీ సునీల్ కుమార్ తన వివరణను లిఖిత పూర్వకంగా లేదా వ్యక్తిగతంగా 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సమాధానం ఇచ్చే క్రమంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి తెచ్చినా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఉత్తర్వుల్లో వెల్లడించింది.

కాగా.. సోషల్ మీడియా (సామాజిక మాధ్యమం ఎక్స్ ) ద్వారా సునీల్ కుమార్ చేసిన ఆరోపణలపై నగరం పాలెం పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష?ంరాజు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వంపై ఈ ఏడాది జూలై 12న సోషల్ మీడియా ద్వారా సునీల్ తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సునీల్‌పై క్రమశిక్షణ చర్యలకు ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ఇప్పటికే బదిలీ చేసి వెయిటింగ్‌లో ఉంచిన ప్రభుత్వం.. 15 రోజుల్లోపు అభియోగాలపై సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

## మల్లారెడ్డి స్కెచ్ మామూలుగా లేదుగా.. ఒకే దెబ్బకు మోదీ, రేవంత్ తో ఫ్రెండ్షిప్!

ఆ సమయంలో ఆయన పక్కనే ఉన్నారు మల్లారెడ్డి. అయితే.. మల్లారెడ్డి కూడా టీడీపీలోకి వెళ్తారనే ప్రచారం ఈ రోజు ఉదయం నుంచి జోరుగా సాగుతోంది. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మల్లారెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. కాలేజీల్లో అక్రమ నిర్మాణాలు, భూ కుంభకోణాలు.. ఇలా రోజుకో వివాదం ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. మల్లారెడ్డి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీలో కొన్ని భవనాలను సైతం కూల్చివేసింది రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం. ఆ సమయంలో రేవంత్ రెడ్డిని కలిసేందుకు మల్లారెడ్డి ప్రయత్నించినా.. అపాయిట్మెంట్ దొరకలేదు. దీంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ లో చేరేందుకు కూడా మల్లారెడ్డి సిద్ధమయ్యారన్న వార్తలు వినిపించాయి.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.

పిజిఆర్ఎస్ గైరాజరైన వికలాంగుల శాఖ ఏడి, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఎక్సైజ్, గనుల శాఖ అధికారి, స్కిల్ డెవలప్మెంట్ , ఉప రవాణా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు 90 శాతం సమస్యలు రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యలే అధికంగా వస్తున్నాయని వీఆర్వో, ఆర్ఐ, డీటీలు డిజిటల్ కీ ద్వారా వెబ్ ల్యాండ్ లో మారుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, డి పట్టాలు మంజూరు చేసిన వారి వివరాలను సేకరిస్తున్నామని పేర్లు మార్చాడానికి మీరెవరని కలెక్టర్ ప్రశ్నిస్తూ, టైటిల్ డిక్లేర్ అయితే ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. పోరంబోకు రస్తా స్థలాలపై డి పట్టా ఇచ్చిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒత్తిడిలకు లోనై నిబంధనలను అతిక్రమిస్తే వ్రుత్తికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె హెచ్చరించారు. ఇటీవల జరిగిన భూ బదలాయింపులో నిబంధనలు అతిక్రమించిన అధికారికి మూడు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేశామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ రికార్డుల మేరకు నిజమైన కక్షిదారులకు చేయాల్సిన పనులపై శ్రద్ధ పెట్టి పనులు చేయాలని ఆమె సూచించారు. చేయలేని వారికి మాత్రం సరైన కారణాలు చూపి ఎండార్స్ ఇవ్వాలన్నారు. రెవెన్యూలో చట్ట వ్యతిరేకంగా పనులు చేసి బదిలీ అయినా రిటైర్డ్ అయిన సంబంధిత అధికారులను వెంటాడుతూ క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు. గోస్పాడు మండలం బీసీ కాలనీకి చెందిన పెద్ద సుబ్బయ్య తనకు కాలు విరిగిందని ఒంటి కాలితో పనులు చేసుకోలేకపోతున్నానని ప్రభుత్వం తరుపున మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ తో పాటు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు, కొత్త సిద్దేశ్వరం గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలు తమకు ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. శిరివెళ్ళ మండలం గోవింద పల్లె లో నూతన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాల (బాలురు)ను త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 210 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తా

**అమరావతి అక్టోబర్ ( 7) రిపబ్లిక్ న్యూస్.:** యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసేందుకు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో మంత్రి లోకేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా లోకేష్ మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాల్లో ఎలాంటి ఆదాయం లేని ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉందని బ్రాహ్మణులు పాదయాత్ర సందరరేగా తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు.

వారికి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప నైవేద్య సాయం రూ.10 వేలకు పెంచినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని 5400 చిన్న ఆలయాల్లో ఎటువంటి ఆటంకం లేకుండా భగవంతుడి సేవకు ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం తమదని నారా లోకేష్ వెల్లడించారు.

ప్రజా చైతన్యమే ధ్యేయంగా యువగళం ...

కాగా.. యువగళం పాదయాత్ర ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగింది. లోకేశ్ 226 రోజులపాటు 3,132 కిలోమీటర్లు నడిచారు. 11 ఉమ్మడి జిల్లాల పరిధిలోని 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 232 మండలాలు/ మునిసిపాలిటీలు, 2,028 గ్రామాల మీదుగా యాత్ర సాగించారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాల్లేక నిరాశా, నిస్ప్రృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు.. ఇంటి నుంచి బయటకు వెళ్తే క్షేమంగా తిరిగి వస్తామనే గ్యారెంటీ లేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు మరోవైపు.. అడ్డగోలు ధరల బాదుడుతో బతుకు భారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశానిస్ప్రృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు తానున్నాను అని నారా లోకేష్ ధైర్యం ఇచ్చారు. మొత్తంగా లోకేష్ 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, ఎనిమిది రచ్చబండలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి 4,353 వినతిపత్రాలు అందుకున్నారు. వివిధ సామాజికవర్గాలు, వృత్తులవారు నేరుగా లోకేశ్‌ను కలుసుకుని కష్టాలు చెప్పుకున్నారు. సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలతో నారా లోకేష్ మమేకమయ్యారు.

సెల్ఫీ చాలెంజ్ పేరుతో టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటి విజయగాథలు.. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపించడం.. అదే సమయంలో టీడీపీ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. వినూత్న రీతిలో కేడర్‌కు, ప్రజలకు దగ్గరయ్యేందుకు చేపట్టిన 'సెల్ఫీ విత్ లోకేశ్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో 3.5 లక్షల మందికిపైగా అభిమానులతో లోకేశ్ సెల్ఫీలు, ఫొటోలు దిగారు. యువ నేతతో సెల్ఫీలు, ఫొటోలు దిగిన వారికి వాటిని స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేలా ఏర్పాటుచేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎప్పటికప్పుడు ఫొటోలను అప్‌లోడ్ చేశారు. పాదయాత్ర వెంబడి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగానికి లోకేశ్ 600కు పైగా లేఖలు రాశారు. పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన ప్రతిచోటా ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

## బంగారు తెలంగాణ నుంచి బెదిరింపుల వరకు.. హన్మంతరావు వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ మండిపాటు





**హైదరాబాద్ అక్టోబర్ ( 7) రిపబ్లిక్ న్యూస్.:** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణను స్వప్నించిన ప్రజలు నేడు బెదిరింపుల తెలంగాణను చూస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌అన్నారు. కాంగ్రెస్ పాలనలో బెదిరింపుల రాజ్యం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావులనుద్దేశించి కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యల తాలూకు వీడియోను ఆయన ఎక్స్‌లో షేర్ చేశారు.

"మైనంపల్లి హన్మంతరావు బెదిరింపుల భాష వినండి. కేటీఆర్, హరీష్ రావు గార్ల మీద పెట్రోలు పోసి ఈయన మీద కూడా పోయాలంట . పక్కా ప్లాను వేస్తరట..జైలుకు కూడా పోతారట. ఏ హన్మంతరావు బహిరంగంగా మాట్లాడిన ప్రతి మాటా నేరం. ఇవన్నీ వారు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు! నిజానికి దీని మీద పోలీసులు సుమోటో కేసు నమోదుచేసి దర్యాప్తు చేయాలి. ఆయన వ్యాఖ్యలపై అక్టోబర్3 నే గజ్వేల్, సిద్దిపేట పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశాం. పోలీసుల నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. స్థానిక ఉన్నతాధికారులతో మాట్లాడితే న్యాయ సలహా తీసుకుంటామని అంటున్నారు. నాకొక అనుమానం. సామాన్య పౌరుడు ఇలానే మాట్లాడితే వెంటనే కేసులు బుక్ చేయరా? మొన్న హైడ్రా బాధితులు కడుపుకాలి సీఎం రేవంత్ రెడ్డిపై శాపనార్థాలు పెడితే న్యాయ సలహా తీసుకొనే కేసులు పెట్టారా? రాత్రికి రాత్రి టాస్క్ ఫోర్స్ వచ్చి అక్రమంగా వాళ్లను ఖాళీ చేయించారు కదా. కళ్ల ముందే నేరం జరిగినా అన్నింటికీ న్యాయ సలహా తీసుకుంటే మరి మనకు ఎందుకు అకాడమీల్లో ట్రెనింగు, సెక్షన్ 154(1) %జతీ౯జ% కింద విస్తృతమైన అధికారాలు, పోలీసు వాహనాలు, యూనిఫాం?"అని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు



**హైదరాబాద్, అక్టోబర్ 07 రిపబ్లిక్ న్యూస్.:** తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు.

హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్ అని ఆయన ఈ సందరరేగా అభివరి?ంచారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ కోసం గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు.

కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయన్నారు. చెరువుల అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా అనేది తమకు లేదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత అజెండాలు అనేవే లేవని ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

హైదారబాద్ నగరంలోనే కాదు.. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు.

ఈ లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర?యాలపై మండిపడుతున్నారు. అలాంటి వేళ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

## తీరనున్న గృహ లబ్ధిదారుల కష్టాలు

**నర్సీపట్నం, అక్టోబరు 7 రిపబ్లిక్ న్యూస్.:** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారుల కష్టాలు ఎట్టకేలకు తీరనున్నాయి. గత వైసీపీ పాలనలో బిల్లుల బకాయిలు విడుదలకాక ఇబ్బందులు పడిన వీరిని కూటమి ప్రభుత్వం ఆదుకోనున్నది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. గృహ నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో గుర్తించేందుకు నిర్వహించిన సర్వే 90 శాతం పూర్తయింది. సమస్య పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సబ్ డివిజన్‌లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం సర్వే దాదాపుగా పూర్తి కావచ్చింది. 2014-19 మధ్య సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.5 లక్షలు మంజూరు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో పాటు అదనంగా కొంత సొమ్ము ఖర్చు చేసి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చారు. చాలా



వరకు బిల్లుల చెల్లింపులు జరిగాయి. కొంత మందికి బిల్లులు మంజూరు కాలేదు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లుల బకాయిలు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో నిర్మించిన ఇళ్లు ఏ స్టేజీలో ఉన్నాయో గుర్తించడానికి కూటమి ప్రభుత్వం సర్వే చేయిస్తున్నది. నర్సీపట్నం సబ్ డివిజన్‌లో 90 శాతానికి పైగా సర్వే పూర్తి చేశారు.

నర్సీపట్నం, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం మండలాలలో 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 5,283 ఇళ్లు మంజూరు చేసింది. వీరిలో 1,958 గృహ నిర్మాణాలు 37 శాతం పూర్తయ్యాయి, 3,325 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి.

**సబ్ డివిన్‌లో 3,464 ఎన్టీఆర్ గృహాల సర్వే**

నర్సీపట్నం, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం మండలాల్లో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో మంజూరు చేసిన 3,464 గృహాల సర్వే జరుగుతున్నది. ఇళ్లు ఏ స్థాయిలో ఉన్నాయి?, బిల్లుల పెండింగ్ వివరాలు, లబ్ధిదారులు ఉన్నారా?, వలస వెళ్లిపోయారా? తదితర సమాచారాన్ని గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సేకరిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు ఆదివారంతో పూర్తయిపోయింది. దాదాపు 90 శాతం సర్వే పూర్తి చేశామని డీఈఈ ఫణికుమార్ తెలిపారు. మరో రెండు రోజుల్లో సర్వేను శాత శాతం పూర్తి చేస్తామని చెప్పారు. నర్సీపట్నంలో 597 గృహాలకు 567, గొలుగొండలో 997కి 859, నాతవరంలో 1,171కి 993, మాకవరపాలెంలో 699కి 639 సర్వే చేశారు. మొత్తం 3,464 గృహాలకు 3,056 సర్వే పూర్తి చేశారు. ఇంకా 408 ఇళ్ల సర్వే పూర్తి చేయాల్సి ఉంది. సర్వే పూర్తయితే లబ్ధిదారులకు బిల్లుల బకాయిలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిసి లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**క్వింటల్ కు 3 వేలు రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి.**
**మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న రైతుల నుండి కొనుగోలు చేయాలి.**
**కలెక్టర్ కార్యాలయం ముట్టడి.**

**నంద్యాల రూరల్, సెప్టెంబర్ 7, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, క్వింటల్ కు 3000రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న రైతుల నుండి కొనుగోలు చేయాలని సీపీఐ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కే. రాధాక ృష?, నాగరాముడు, భాస్కర్, మోటారాముడు, సిపిఐ సీనియర్ నాయకుల సంజీవులు, జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు, వై. భార్గవ్, బాలక ృష?, హరినాథ్, జి. రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లానాయకులు నరసింహులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మొక్కజొన్నకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని, అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మధ్య దళారిలను అరికట్టి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, వెలుగోడు మండలంలో మొక్కజొన్న పంటకు కాపలాగా ఉన్నయువ రైతు శివగంగాధర్ రావు కుటుంబానికి 50 లక్షల రూపాయలిచ్చి ఆదుకోవాలని కోరుతూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి దాదాపు వందల మంది రైతులతో కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్విస్తున్న కలెక్టర్ చాంబర్ వద్దకు చొచ్చుకుపోయి డిమాండ్స్ కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ రాజకుమారీ గనియాకు ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న అధ్యక్షతన నిర్వహించగా, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతులు 20 వేల హెక్టార్లలో మొక్క జొన్న పంట వేయడం జరిగిందని, సిపిఐ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులు నుండి జిల్లాలో మొక్కజొన్న పండించిన ప్రాంతాలను పరిశీలించి రైతులతో చర్చించడం జరిగిందని, కానీ మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల అధిక శాతం మొక్కజొన్న పంట చేతికి రాక రైతులు ఇబ్బందులకు గురైనారని, వాటితో పాటు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో మధ్య దళారులు రైతులను మోసిగించే పద్ధతిలో క్వింటాలు 2300



కొంటున్నారని, వేసిన పంటకు తగిన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు రైతుల బాధలు తెలిపేందుకు ప్రజా వేదికలో విన్నవించగా జిల్లా అధికారులను పంపినామని చెప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. మార్క్ ఫెడ్ అధికారులు మధ్యవర్తులు, దళారులు లేకుండా రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భూమని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు, మహిళా సంఘం నాయకురాళ్లు లక్ష్మీదేవి, రజిత, సుశీలమ్మ. ముర్తుజాబి, మున్ని, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్, రవి ఉదయ్, జిల్లా నలుమూలల నుండి మొక్కజొన్న రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు




**గడివేముల: అక్టోబర్ ( 7) రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఐదవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అన్నపూరా?దేవిగా దర్శనమిచ్చారు. ఆస్వాయుజ శుద్ధ పంచమి సోమవారం అనురాధ నక్షత్రం నందు ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, సత్యనారాయణ శర్మలచే అన్నపూరా?దేవి కుంకుమార్చన, శివాభిషేకం, మహా మంగళహారతి తీర్థప్రసాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులతో భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు.ఈ సందరరేగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ అన్నపూరా?దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారని, సకల చరాచర స ృష్టికి ప్రాణాధారమైన అన్నం ఈ తల్లి దయవల్లనే లభిస్తుందన్నారు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో ఆది పరాశక్తిని అర్చిస్తే బుద్ధివికాసం, సమయసూర్తి, బుద్ధి కుశలత, వాక్సిద్ధి, శుద్ధి కలుగుతాయి.మానవుడ్ని సంపూరు?డిగా ఈ తల్లి అనుగ్రహిస్తుంది. అమ్మ ధరించిన అక్షయపాత్ర సకల శుభాలను అందిస్తుంది. బిడ్డల ఆకలి తీర్చడానికి ఆదిపరాశక్తి స్వయంగా అన్నపూరా?దేవిగా రావడం ఈ అవతార విశేషం. పరిపూర?మైన చిత్తంతో ఆరాధించిన వారి సమస్తపోషణా భారాన్ని ఈమె స్వయంగా వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్, ఎన్ మల్లికార్జున, కార్యదర్శి సి.వి రమణయ్య, ఉప కార్యదర్శి సురేష్ కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు,యువతి యువకులు పిల్లలు పాల్గొన్నారు.


# రేషన్ కార్డులు ఇచ్చేదెప్పుడు...?

**మంచిర్యాల, అక్టోబరు 7 రిపబ్లిక్ న్యూస్ :** కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం లభించడం లేదు. ఈనెల 2వ తేదీ నుంచి కొత్త దరఖాస్తులను స్వీకరిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రక్రియను నిలిపివేసింది. దీంతో అర్హులైన వారు ఆందోళన చెందుతున్నారు. రెండేళ్ల నుంచి రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త కార్డులను జారీ చేయడం లేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథ కాలకు దూరం అవుతున్నారు.

**రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ హామీ...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఆ తర్వాత అనేకమంది దరఖాస్తులు చేసుకోగా, వాటిని 2022 సంవత్సరంలో పరిశీలించి, అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్సైట్ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందరరేగా తాము అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది. ఆ మేరకు రేవంత్ రెడ్డి నేత ృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆరు గ్యారంటీ పథకాలతోపాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించారు. మొదట డిసెంబర్ 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలను అమలు చేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపజేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు, కొత్త రేషన్ కార్డుల కోసం కూడా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.

దరఖాస్తు ప్రక్రియలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500ఇవ్వడం, రూ. 500కే వంట గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, తెలంగాణ ఉద్యమ కార్డులకు 250 గజాల స్థలంతో పాటు ఇళ్లు మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, చేయూత కింద కొత్తగా పింఛన్ మంజూరు కోసం ప్రజాపాలన దరఖాస్తు ఫారాన్ని రూపొందించారు. కోరిన విధంగా దరఖాస్తులను పూరించిన ఆశావహులు వాటిని అధికారులకు అందజేశారు. వీటితోపాటు రేషన్ కార్డులు లేనటువంటి వాళ్లు తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు.




**జిల్లాలో 15వేల పైచిలుకు దరఖాస్తులు**

జిల్లాలో రేషన్ కార్డుల కోసం 15వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని జిల్లా అధికారులు ప్రభుత్వానికి పంపించారు. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి చైర్మన్గా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహా సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘం అర్హులైన వారికి రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసింది. ఈ నెల 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. దీంతో రేషన్ కార్డుల జారీ కోసం ఎదురుచూస్తున్న వాళ్లు నిరాశ, నిస్ప్రుహలకు గురవుతున్నారు. రేషన్ కార్డులు లేక మార్చి 1 నుంచి అమల్లోకి వచ్చిన రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందలేకపోతున్నారు. రేషన్కార్డు ఆధారంగా రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయగా, కార్డులు లేని వారికి రుణమాఫీ కాలేదు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ప్రభుత్వానికి నివేదికను పంపించారు. కానీ ఇంకా రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమకాలేదు. రేషన్ కార్డు ఉంటే అందరితోపాటు తమకు కూడా రుణమాఫీ అయ్యేదనే అభిప్రాయాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పాలకొమ్మ చెట్టు స్థలాన్ని కాపాడండి...
## ఏపీ ఎమ్మార్పీఎస్



**నంద్యాల, అక్టోబరు 7, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పురపాలక సంఘానికి చెందిన పాలకొమ్మ చెట్టు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి.

పట్టణం లోని శ్రీనివాస సెంటర్ నుండి నాగులకుంట రోడ్డు నందు మున్సిపాలిటీ కి చెందిన స్థలంలో శతాబ్దాల చరిత్ర కలిగిన హైందవులు పవిత్రంగా భావించి పూజించే పాలకొమ్మ చెట్టు ఉన్న సర్వే నెం. 841 స్థలాన్ని కబ్జాదారుడు తప్పుడు సర్వే నెంబరు చూపించి నాడు నరికి వేయబడిన సదరు స్థలం తనదని మున్సిపల్ అధికారుల అండదండలతో అప్రూవల్ తెచ్చుకొని కోట్ల రూపాయలు విలువ చేసే పాల కొమ్మ చెట్టు ఉన్న స్థలాన్ని యదేచ్చగా తెలుగుదేశం నాయకులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాడు. మాదిగలకు జీవనోపాధి ఉన్న పాల కొమ్మ చెట్టు స్థలం కబ్జాకు గురికావడం అన్యాయమని, ఈ స్థలాన్ని కాపాడాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రవికిరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన గళం విప్పారు. న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఈ నెల జరుగబోవు మున్సిపల్ సమావేశాన్ని అడ్డుకుంటామని ఈ సందరరేగా హెచ్చరించారు.

## బలిజలు ఐక్యతగా నిలిచి తమ హక్కులను సాధించుకోవాలి..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ సంఘీయుల కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందరరేగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.వి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో బలిజలు అంతా ఏకతాటిపై నిలిచి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బలిజలు ఐక్యతగా నిలిచి అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు . ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు నల్లగట్ల బాలుడు అర్జీ గారి నరసింహుడు, రాందాస్, ఆకుల వెంకటసుబ్బయ్య, నీలి వెంకటేశ్వర్లు, శెట్టి వేణు గోపాల్, మైలేరి మల్లయ్య, పడగండ్ల మద్దిలేటి, ఆవుల రాం పుల్లయ్య, వెంకటసుబ్బయ్య, బావికాడి గుర్రప్ప, ప్రసాద్, అర్జీ గారి సీను, ఈశ్వరయ్య, బాలయ్య, నాగిశెట్టి శ్రీకాంత్, నాగరాజు, పాంపల్లి శ్రీకాంత్, గుబగుండం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్ల పంచాయితీపై విచారణ

**ఇన్చార్జి డీపీవోతోపాటు మిగిలిన ఉద్యోగుల వద్ద వివరణ తీసుకున్న విచారణాధికారి**

**ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 7 రిపబ్లిక్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్–5, 6 (సచివాలయ కార్యదర్శులు) ఉద్యోగుల బదిలీల అక్రమాలపై విచారణ జరిగింది. ఆంధ్రజ్యోతిలో గత రెండు రోజుల నుంచి వస్తున్న కథనాలతో కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణకు ఆదేశించారు. కౌన్సెలింగ్ నాటి నుంచి ఉద్యోగుల ఆర్డర్లు ఇచ్చేంత వరకు జరిగిన పరిణామాలపై ఆరా తీసినట్లు తెలిసింది. ఉద్యోగుల నుంచి భారీగా వసూళ్లపై ఫారెస్టు సెటిల్మెంట్ ఆఫీసర్(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్) లోకేశ్వరరావును విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో సోమవారం సాయంత్రం జిల్లా పంచాయతీ కార్యాలయంలో అక్రమ వసూళ్లపై విచారణ చేశారు. ఇన్చార్జి డీపీవో ఉషారాణితోపాటు బదిలీపై వెళ్లిన ఏఓ శివప్రసాద్, సంబంధిత సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ కిషోర్తోపాటు డిప్యుటేషన్పై బయటకు వెళ్లిన సాయిని విచారించారు. ఉద్యోగుల బదిలీలపై వివరణ రాసి ఇవ్వాలని విచారణాధికారి కోరినట్లు సమాచారం. అందుకు సంబంధించి సంబంధిత అధికారులు, ఉద్యోగులు వారి వివరణను విచారణాధికారికి అందజేశారు. గ్రేడ్–5, 6 ఉద్యోగులను ఏ ప్రాతిపదికన బదిలీ చేశారని ఆరా తీసినట్లు సమాచారం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే బదిలీలు చేపట్టినట్లు డీపీవో ఉషారాణి విచారణాధికారి ద ృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. విచారణ నేపథ్యంలో పరిస్థితులు ఏలా ఉంటాయోనని సంబంధిత ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

**విస్త ృత చర్చకు దారితీసిన వ్యవహారం**

గత రెండు రోజుల నుంచి జిల్లా పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వరుస కథనాలు విస్త ృతంగా చర్చకు దారితీశాయి. సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్లో కూడా ఇదే అంశంపై అధికారుల మధ్య చర్చ నడిచింది. ఇందులో ఏఏ ఉద్యోగి ఉన్నాడనే దానిపై కూడా అధికారులతోపాటు ఉద్యోగులు కూడా ఆరా తీయడం ప్రారంభించారు.

## అదృష్టం వరించేదెవరినో?



**బెల్లంపల్లి, అక్టోబరు 7 రిపబ్లిక్ న్యూస్ :** సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం నిరీక్షిస్తున్న అభ్యర్థుల కల సాకారం కానుంది. వారం రోజుల క్రితం డీఎస్సీ ఫలితాలతో జిల్లా అభ్యర్థులు ఆనందంలో మునిగిపోయారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం సంబంధిత జిల్లా అధికారులు ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. ఈ నెల 9న హైద్రాబాద్లోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్రెడ్డి ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందించనున్నారు. ఎవరికి ఉద్యోగం వస్తుందోనని డీఎస్సీ అభ్యర్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

**–తీరనున్న ఉపాధ్యాయుల కొరత**

జిల్లాలో 288 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో ఉన్న 288 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 70, పీఈటీ 3, ఎస్జీటీలు 176, స్పెషల్ ఎడ్యుకేటర్ 23, బాషా పండితులు 16 పోస్టులకు సంబంధించిన పరీక్షలో ఎంపికైన వారికి సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. డీఎస్సీ పోస్టుల భర్తీలో ఎస్జీటీ పోస్టులు అధికంగా ఉండడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఊరట కలుగనుంది.

**డీఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ**

జిల్లాలో 288 పోస్టులకు 715 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇందులో 663 మంది అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యారు. మిగిలిన 52 మంది వివిధ కారణాలతో హాజరు కాలేదు. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు 1:3 నిష్పత్తి ప్రకారం నివేదికలను ఆన్లైన్లో పొందుపర్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన ముగియడంతో ఎంపికైన అభ్యర్థులకు ఈ మెయిల్ ద్వారా కానీ ఫోన్ ద్వారా కానీ సమాచారం అందించనున్నారు. దీంతో ఎంపికైన అభ్యర్థులు ఈనెల 9న హైద్రాబాద్లో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు.

**ఆన్లైన్లో నమోదు చేశాం – డీఈవో యాదయ్య**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో డీఎస్సీ 2024కు ఎంపికైన అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్లను పరిశీలించాం. వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేశాం. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దిశ నిర్దేశం ప్రకారం జిల్లాలో నియామక ప్రక్రియ కొనసాగుతుంది.



## విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తాం మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని జీవో 117 రద్దుపరిచి ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని అలాగే డిఇఓ పూల్ లో ఉండే భాషా పండితులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని, బోధనానుభవం ఉన్న ప్రధానోపాధ్యాయులతోనే జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఉపాధ్యాయులు తెలియజేసినటువంటి సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ద ృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించడానికి సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి లోకేష్ అహర్నిశలు క ృషి చేస్తున్నారని దీని ద్వారా విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. షరీఫ్, సంఘ నేతలు అన్నెం శ్రీనివాసరెడ్డి, ఎమ్ .వి.ప్రసాద్ నీలం వెంకటేశ్వర్లు, మాబు భాష, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పో ఎన్ఎండి ఫరూక్ కి 1,10,000 రూపాయల చెక్కును అందజేసిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల బృందం



**నంద్యాల అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి , డైరెక్టర్ ఎన్.వి. వాసుదేవరెడ్డి , లెక్చరర్స్ , కాలేజీ స్టాఫ్ , కాలేజీ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో 1,10,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి అందజేశారు ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 1,10,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు

## మహానందీశ్వర స్వామికి రావుస్ విద్యాసంస్థల లక్ష రూపాయలు విరాళం

**నంద్యాల సెప్టెంబర్ 7( రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వర స్వామి దేవస్థానం కు అభివ ృద్ధి పనులు కార్యక్రమం చేపట్టడానికి సోమవారం నంద్యాలకు చెందిన రావుస్ కాలేజ్ అధినేత %వీ,ఎ%, అప్పారావు , ఆలయ పరిచారకులు పుల్లారు, జనార్దన్ శర్మ చేతుల మీదుగా లక్ష రూపాయలు విరాళంగా ఆలయ ఏ,ఈఓ ,వై ,మధు కు ఇవ్వడం జరిగింది. మహానంది దేవస్థానం అభివ ృద్ధికి దాతలు విరాళంగా లక్ష రూపాయలు అందజేశారు. దాతను ఏ,ఈఓ,వై ,మధుఅభినందించి,స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు.



# స్మశాన వాటికలకు స్థలాలు అన్వేషించండి.



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 07, రిపబ్లిక్ న్యూస్ :** జిల్లాలో అన్ని గ్రామాలలో స్మశాన వాటికలకు స్థల సమస్య ఉందని రెవెన్యూ అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించి స్థలాలను అన్వేషించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆర్డీఓలు, తాహాసిల్దారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా జిల్లా అధికారులు, మండల స్థాయి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్మశాన వాటికల స్థల కేటాయింపుపై 2023 సంవత్సరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినప్పటికీ ప్రతి మండలంలో స్మశాన వాటికల స్థల సమస్య ఉందని మండల తాసిల్దారులు, ఆర్డీఓలు ప్రత్యేక ద ృష్టితో స్థలాలను అన్వేషించి గ్రామాల వారీగా నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. స్మశాన వాటికల స్థల సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో పుణ్యకార్యంగా భావించి ప్రాధాన్యతాంశంగా స్థలాలను అన్వేషించి గ్రామాల వారిగా నివేదికలు అందజేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న 60 చెత్త సంపద తయారీ కేంద్రాలకు కూడా స్థలాలను గుర్తించి కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసుల కింద 1753 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లాయని జిల్లా అధికారులు ఎందుకు ద ృష్టి పెట్టడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వారంలో ఒకరోజు కేటాయించుకుని క్లియర్ చేయాలని ఆమె సూచించారు. రెవెన్యూ లో 1208, పోలీస్ శాఖలో 184, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో 90 తదితర శాఖల్లో పెండింగ్లో ఉన్న ఏపీ సేవా సర్వీసులను రెండు రోజులలో క్లియర్ చేయాలని ఆమె ఆదేశించారు. ఏపీ సేవా సర్వీస్ ద్వారా 540 సర్వీస్ లను ప్రజలకు అందిస్తున్నామని ఆలస్యం చేయకుండా నిరీ?తకాల పరిమితిలోగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. 200 రోజుల కార్యాచరణ ప్రణాళికా లక్ష్యాల సాధనపై దసరా పండుగ తర్వాత ప్రతివారం తాను సమీక్షిస్తానని ఇందుకు సంబంధించి నివేదికలో పొందుపరిచిన విధంగా పురోగతి కనపడాలని అధికారులను సూచించారు. ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ద్వారా 90 కోట్ల రూపాయల పనులకు సంబంధించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని ఈనెల 14 నుండి 21 తేదీలోగా రోడ్లు, డ్రైన్లు, తదితర నిర్మాణ పనులకు సంబంధిత ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పనుల ప్రగతిపై ప్రతి బుధవారం తాను సమీక్షిస్తానన్నారు. ఉపాధి హామీ కింద ప్రభుత్వం కేటాయించిన నిధులను ఫిబ్రవరి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయడంతో పాటు లేబర్ మొబిలైజేషను విపరీతంగా పెంచాలని కలెక్టర్ ఎంపీడీఓలు, డ్వామా అధికారులను ఆదేశించారు. స్వరా?ంధ్ర 2047 దార్శనిక రూపకల్పనకు సంబంధించి రైతులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అన్ని వర్గాల ప్రజల నుండి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా అభిప్రాయాలు సేకరించాలన్నారు.

**200 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సిద్ధం చేయండి.**
**ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండి.**
**స్వరా?ంధ్ర 2047 క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజాభిప్రాయాలు సేకరించండి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



అన్ని జిల్లాలలో లక్ష, లక్షన్నరకు పైగా ఫీడ్బ్యాక్ సేకరించారని మన జిల్లాలలో 60,000 మాత్రమే సేకరించారని ప్రత్యేక ఫోకస్ పెట్టి చేయించాలన్నారు. రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి 97 శాతం మాత్రమే ఈ-పంట నమోదు అయిందని మిగిలిన మూడు శాతం ఈ- పంటను త్వరితగతిన పూర్తి చేసి ఈకేవైసీను ప్రక్రియను ముగింపు చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, సోయాబీన్ పంటనష్ట వివరాలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రోజువారి ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయిలో విచారించి సరైన నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.







# పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 07, రిపబ్లిక్ న్యూస్ ::** గత ఆగస్టు 30, 31 తేదీలలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గ ృహాలకు నష్టపరిహారం అందించామని సాంకేతిక కారణాలవల్ల పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా నష్టపరిహారం అందని పదిమంది బాధితులకు లక్ష రూపాయల నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అధిక వర్షాల దెబ్బతిన్న పంటలు, గ ృహాలు, పశుసంపద బాధితుల పరిహారానికి సంబంధించి బ్యాంక్ ఖాతాలో ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో నిధులు జమ కాని 10 మంది బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందని బాధితుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని సంబంధిత మొత్తాలను కలెక్టర్ల అకౌంట్ లలోకి జమ చేసి నష్టపరిహారం అందని బాధితులకు అందజేయాలని ఆదేశించిందన్నారు. ఈ మేరకు అధిక వర్షాలకు దెబ్బతిన్న 331 గ ృహా బాధితులకు గాను 321 మంది ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని మిగిలిన 10 మంది బాధితులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున లక్ష రూపాయలు నగదు మొత్తాలను పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ ఎ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి



**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం%అ% "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి



కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి. ఆర్. ఎస్.ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది-ఎన్ ఎం డి ఫరూక్

**రైతులకు రాయితీ పప్పు శనగల విత్తనాలు పంపిణీ**

**నంద్యాల అక్టోబర్ 7 ( రిపబ్లిక్ న్యూస్):**

మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చేతుల మీద నంద్యాల నియోజకవర్గ రైతులకు వ్యవసాయ శాఖ తరపున రాయితీ పై పప్పు శనగల విత్తనాల పంపిణీ కార్యక్రమము స్థానిక మార్కెట్ యార్డు, టెక్కే, నంద్యాల నందు ఉదయము 10.30 గంటలకు జరిగినది. ఇందుకు గాను నంద్యాల మండలానికి 186 క్వింటాల్ , జేజి11 రకం శనగ విత్తనాలు కేటాయించడం జరిగినది. ఈ విత్తనాలను గుంతనాల, మిట్నాల, పుసులూరు, పులిమద్ది, భీమవరం ఊడు మాల్పురం , మూలసాగరం గ్రామాలకు కేటాయించడం జరిగినది. ఈ విత్తనం యొక్క పూర్తి ధర క్వింటాల్ కి 9400 రూపాయలు కాగా 25 శాతము సబ్సిడీ 2350 రూపాయలు పోను 7050 రూపాయలు రైతు వాటాగా చెల్లించాలి. రైతు వాటాగా ఒక్క 20 కేజీ ల బస్తా కి 1410 రూపాయలు చెల్లించాలి. ఎకరాకి 2 బస్తాలు చొప్పున 5 ఎకరాలకు 10 బస్తాలు వరకు ఒక్కో రైతుకు ఇవ్వడం జరుగుతుంది. విత్తనాలు కావలసిన రైతులు సమీప రైతు సేవా కేంద్రమును సందర్శించి రిజిస్ట్రేషన్లు చేయించుకొని శనగ విత్తనాలు పొందగలరని తెలియజేయజేశారు. మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ వ్యవసాయమే మన రాష్ట్రానికి ముఖ్యమైన జి.డి.పి. వనరు అని రైతు బాగుంటే అందరూ బాగుంటారని రైతులతో మరియు వ్యవసాయ అధికారులతో త్వరలో సమావేశము ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు కాని విత్తనాలు కానీ, వ్యక్తిగత యంత్ర పరికరాలు సబ్సిడీ పై కానీ ఒక నివేదిక తయారు చేసు అతి త్వరలో ముఖ్యమంత్రి తో మాట్లాడి అన్ని మంజూరు చేయించి రైతుల అభివ ృద్ధి కోసం తోడ్పడుతామని తెలియజేసారు. మార్కుఫెడ్ బోర్డ్ డైరెక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కానీ యూరియా, డి.ఏ. పి ఎరువులు కానీ కొరత లేవని ఇంకా అవసరమైతే వెంటనే తెప్పుస్తామని తెలియజేసారు అలాగే రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్దతులను అనుసరించి పంటలు పండించాలని అలాగే నీటిని ఆదా చేయటానికి బిందు సేద్యము మరియు స్ప్రింక్లర్ లు వాడాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ మెంబర్ తులసి రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి , భూపాల్ రెడ్డి, చాపిరేవుల, రవి బాబు ఎంపీటీసీ, మిట్నాల, గోస్పాడు మండల కన్వీనర్ తులసి రెడ్డి , వీర సింహ రెడ్డి, యం. క ృషా? పురం బాలేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెలిగొండా రెడ్డి , ఈశ్వర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి, వై.వి మురళిక ృష? , సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ , వ్యవసాయ అధికారులు ప్రసాద రావు , స్వప్నికా , ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది నంద్యాల మరియు గోస్పాడు మండల రైతులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com